SL. No. : DD

ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 64 ]
Total No. of Questions : 64 ]

**CCE PR**

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 8
[ Total No. of Printed Pages : 8

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L** **Code No. : 04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು
# Subject : First Language — TELUGU

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Repeater)**

ದಿನಾಂಕ : 15. 06. 2017 ] [ Date : 15. 06. 2017

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 9-30 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 12-45 ರವರೆಗೆ ] [ Time : 9-30 A.M. to 12-45 P.M.

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125 ] [ Max. Marks : 125

*విద్యార్థులకు సాధారణ సూచనలు :*

1. ఈ ప్రశ్నపత్రిక 64 లక్ష్యాత్మక మరియు విషయాత్మక ప్రశ్నలు కల్గియున్నవి.
2. ఈ ప్రశ్నపత్రికను రివర్స్ జాకెట్‌తో సీల్ చేయడమెనది. పరీక్ష ప్రారంభ సమయం కాగానే ప్రశ్నపత్రిక కుడివైపున చింపి తెరువవలెను. ప్రశ్నపత్రికలోని పుటలన్నియూ సరిగ్గావున్నాయా అని పరీక్షించండి.
3. లక్ష్యాత్మక మరియు విషయాత్మక విధానపు ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.
4. కుడివైపు మార్జిన్‌లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు / మార్కులను సూచించును.
5. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమెనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

ಇಲ್ಲಿಂದ ಕತ್ತರಿಸಿ

TEAR HERE TO OPEN THE QUESTION PAPER
ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆಯನ್ನು ತೆರೆಯಲು ಇಲ್ಲಿ ಕತ್ತರಿಸಿ

Tear here



www.careerindia.com

CAREERINDIA



# భాగం - ఎ

## (గద్యము, పద్యము)

**ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబులు రాయండి :** 16 × 1 = 16

1. బ్రహ్మపుత్రి ఎవరు ?
2. మధుమాసం ఎక్కడ అవతరిస్తుంది ?
3. కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది ?
4. ఇంద్రుడు ఎవరితో మొరపెట్టుకొన్నాడు ?
5. శకుంతల పెంపుడు తండ్రి ఎవరు ?
6. కణ్వుడు ఏ పాశాన్ని తెంచుకోలేక పోయాడు ?
7. కల్పన తల్లిదండ్రులెవరు ?
8. రాము పరిస్థితి ఎలాంటిది ?
9. రేపుమీద చూపున్నది ఎవరికి ?
10. సామెతలను ఎన్నివిధాలుగా వర్గీకరింపవచ్చును ?
11. కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి దేనికి లభించినది ?
12. మితవ్యయాన్ని ఎలాంటి వ్యక్తి సాధింపగలడు ?
13. రైతును మేలుకొలిపే అలారం గడియారం ఏమిటి ?
14. ఈ ప్రపంచంలోని స్వార్థ జీవు లెవరు ?
15. ధృతరాష్ట్రుని తమ్ముడెవరు ?
16. త్రిజట దూరంగా ఎందుకు నిద్రించింది ?

**కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** 16 × 2 = 32

17. కల్పనాచావ్లా ఎక్కడ, ఏ సంస్థలో అంతరిక్షయాత్రకు శిక్షణ పొందింది ?
18. 'ఆదాయ సేకరణ' అనగా ఏమిటి ?
19. కవులు కళాకారులు దేనిని ప్రతిఘటించాలి ?



www.careerindia.com

CAREERINDIA



20. అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?

21. కంబారగారి రచనలు ఏయే భాషలలోనికి అనువదింపబడ్డాయి ?

22. వృద్ధమాతాపితల పరిస్థితి ఎలాంటిది ?

23. కుంతీదేవిగా గుర్తించిన కర్ణుడు ఆమెతో ఏమన్నాడు ?

24. గంగాతుంగలు ఏ విధంగా సమానగౌరవాన్ని పొందాయి ?

25. చీకట్లులోకానికి ఏవిధంగా అందాన్ని గూర్చాయి ?

26. రైతులకు ఇష్టమైన ఆటలు ఏమిటి ?

27. కంబారగారి ఏయే ఊళ్ళలో ఉపన్యాసక వృత్తిని చేశారు ?

28. సూరన కవితా లక్షణాలేమిటి ?

29. రైతులో త్రిమూర్తుల రూపం ఎలా దాగిఉంది ?

30. రసజ్ఞతలేనివాని చదువు ఎలా నిరర్థకం ?

31. తల్లిమాటలు విని దూడ ఎలా బాధపడింది ?

32. అనుమతి నిరాకరించిన ధృతరాష్ట్రునితో శకుని ఏమన్నాడు ?

**కింది వానికి సందర్భములను వివరించండి :** 6 × 3 = 18

33. శరీరమాద్యంఖలు ధర్మ సాధనమ్.

34. ప్రభువులు గోరంతలు కొండంతలు చేయుచున్నారు.

35. మాటలాడ పనికలిగి వచ్చితిని.

36. హృదయమున పాండవాంగన మెరియ వలదె.

37. 'నేబోదు' నంచు గన్నీరు నించు.

38. సన్మాన వేదిక సంతాప వేదికగా మారింది.

**కింది కవుల కాలము, బిరుదము మరియు రచనలను తెల్పండి :** 2 × 3 = 6

39. గోనబుద్ధారెడ్డి

40. శ్రీ దేవులపల్లి రామానుజరావు



www.careerindia.com

CAREERINDIA



41. కింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : 1 × 4 = 4

చదువదియెంతగల్గిన ..............................................

..................................................................

..................................................................

................................ రుచిపుట్టగనేర్చునటయ్య భాస్కరా!

లేదా

ఆకాశంబును భూమియున్పుటలు .................................

..................................................................

..................................................................

.......................................... యనంతా భక్తచింతామణీ!

42. కింది పద్యాన్ని చదివి సారాంశమును రాయండి : 1 × 4 = 4

"చేయను 'తల్లీ! నీవెట

పోయెద' వనునన్నుడించిపులివాతబడన్

బోయెదవే ? 'యను జెల్లం

బో" ? యను నింకేటి బ్రతుకు పోనాకు' ననున్.

కింది ప్రశ్నలలో ఏవేని రెండు ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయండి :

2 × 4 = 8

43. కృషీవలుడు పద్య సారాంశమును వివరించి రాయండి.

లేదా

రైతు శ్రమించే విధాన్ని వివరంగా తెల్పండి.

44. దుర్యోధనుని దుష్టస్వభావన్ని గురించి తెల్పండి.

లేదా

కౌరవ పాండవుల నడుమ కలహానికి దారితీసిన పరిస్థితుల్ని వివరించండి.



www.careerindia.com

CAREERINDIA



45. ఈ కింది గద్యాన్ని చదివి దిగువన యిచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులు రాయండి : 4 × 1 = 4

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య తల్లిదండ్రులు చిక్కబళ్ళాపుర సమీపంలోని ముద్దెనహళ్ళి గ్రామంలో స్థిరపడివారు. ఈయన తండ్రి శ్రీనివాసశాస్త్రి, తల్లి వెంకటలక్ష్మి. ఈ పుణ్యదంపతులకు విశ్వేశ్వరయ్య 1861 సెప్టెంబరు 15న జన్మించారు. విశ్వేశ్వరయ్య చిన్నతనంలోనే తండ్రి మరణించారు. ఆయన మేనమామ రామయ్య బాలుడైన విశ్వేశ్వరయ్యను బెంగళూరు సెంట్రల్ కాలేజీలో చదువుకునే ఏర్పాటు చేశారు.

ప్రశ్నలు :

అ) విశ్వేశ్వరయ్య తల్లిదండ్రులు ఎక్కడ స్థిరపడ్డారు ?

ఆ) విశ్వేశ్వరయ్య తల్లిదండ్రుల పేర్లేమి ?

ఇ) విశ్వేశ్వరయ్య ఎప్పుడు జన్మించారు ?

ఈ) విశ్వేశ్వరయ్య ఎక్కడ ఏ కాలేజీలో చదువుకున్నారు ?

## భాగం - బి

### (వ్యాకరణం, అలంకారం, ఛందస్సు)

ఈ కింది ప్రశ్నలకు దిగువన నాలుగు జవాబులు ఇవ్వబడినవి. వాటిలో సరియైన జవాబును క్రమాక్షరముతో పాటు రాయండి : 10 × 1 = 10

46. 'పసిడి' — ఈ పదానికి అర్థం

(ఎ) రాగి (బి) ఇత్తడి

(సి) కంచు (డి) బంగారం

47. విష్ణువు, పాము, కోతి ఈ పదాలకు నానార్థము నిచ్చు పదం ?

(ఎ) బ్రహ్మ (బి) హరి

(సి) ఈశ్వరుడు (డి) ఇంద్రుడు



www.careerindia.com

CAREERINDIA



48. లేఖ, జవాబు — అను పదాలకు పర్యాయ పదం

(ఎ) తూర్పు (బి) పడమర

(సి) ఉత్తరం (డి) దక్షిణం

49. 'పురము' — పదమునకు వికృతి పదం

(ఎ) ప్రోలు (బి) ప్రాలు

(సి) పోలు (డి) ప్రేలు

50. దేవ + ఆలయం = దేవాలయం — ఇది ఈ సంధియగును

(ఎ) ఇకార సంధి (బి) త్రిక సంధి

(సి) గుణ సంధి (డి) సరవర్ణదీర్ఘ సంధి

51. వాగ్దేవి-వాక్కుకుదేవి — దీనికి వ్యుత్పత్తి అర్థమునిచ్చుపదం

(ఎ) లక్ష్మి (బి) సరస్వతి

(సి) పార్వతి (డి) సుమతి

52. 'బల పరాక్రమములు' — ఇది ఈ సమాసం

(ఎ) ద్విగు సమాసం (బి) ద్వంద్వ సమాసము

(సి) రూపక సమాసం (డి) షష్ఠీ తత్పురుష సమాసము

53. నిన్, నున్, లన్ గూర్చి గురించి — ఇది ఈ విభక్తి ప్రత్యయం

(ఎ) ప్రథమా విభక్తి (బి) ద్వితీయా విభక్తి

(సి) చతుర్థీ విభక్తి (డి) పంచమీ విభక్తి

54. చంపకమాల వృత్తములో — ఈ గణములు వచ్చును

(ఎ) న, జ, భ, జ, జ, జ, ర (బి) భ, ర, న, భ, భ, ర, వ

(సి) మ, స, జ, స, త, త, గ (డి) స, భ, ర, న, మ, య, వ

55. ఉన్నది ఉన్నట్లుగా వర్ణించు అలంకారాన్ని ఇలా అంటారు

(ఎ) ఉపమాలంకారం (బి) అతిశయోక్తి

(సి) స్వభావోక్తి (డి) రూపకాలంకారం



www.careerindia.com

CAREERINDIA



కింది వాటికి పద సంబంధాలను రాయండి : 4 × 1 = 4

56. ఏ, ఓ, అర్ లు : గుణములు :: ఆ, ఈ, ఏ లు : ........................ .

57. వన్నె : వన్నియ :: కన్య : ........................ .

58. పేరుకు బదులుగా వాడునది : సర్వనామం :: పనిని తెలిపేది : ........................ .

59. క, చ, ట, త, ప - లు : పరుషములు :: గ, జ, డ, ద, బ - లు : ........................ .

60. ఈ కింది పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి, ఏ పద్య పాదమో తెలుపుము : 1 × 3 = 3

ఇరులు నిశాసతీభుజము లెక్కి శిరమ్మున నిక్కి తారకా

61. ఈ కింది వాక్యము నందలి అలంకారమును వివరించండి : 1 × 3 = 3

ఇది నీరజోత్కర కాంతిన్మృదురత్నపు కంబళమ్ము మెయిగన్పట్టున్.

## భాగం - సి

### (సామెత, లేఖ మరియు వ్యాసం)

62. కింది సామెతలలో *ఒక* దానిని వివరించండి : 1 × 3 = 3

పేదవానికోపం పెదవికి చేటు.

*లేదా*

అనువుగాని చోట అధికుల మనరాదు.

63. ఈ కింది వానిలో *ఒకదానికి* లేఖ రాయండి : 1 × 5 = 5

మీ పాఠశాలలో జరుపుకొన్న గణతంత్ర దినోత్సవమును గూర్చి మిత్రునికి లేఖ రాయండి.

*లేదా*

విహారయాత్ర గడిపిన విధమును గురించి మిత్రునికి లేఖ రాయండి.

64. ఈ కింది వానిలో ఏదేని *ఒక* వ్యాసమును రాయండి : 1 × 5 = 5

* గ్రంథాలయములు - ప్రయోజనాలు
* క్రీడలు - ప్రయోజనాలు
* విద్యార్థులు - క్రమశిక్షణ

www.careerindia.com

www.careerindia.com